ANN తెలుగు

Follow: @ANNTELUGU

09-09-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 276 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ప్రభుత్వ పథకాలతో 90 శాతం ప్రజలకు లబ్ధి

### త్వరలోనే నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టులను భర్తీ చేస్తాం

42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు.. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

వివరాలు 2లో

**టాప్ న్యూస్**

## తగ్గేదెలే...



- బీసీ రిజర్వేషన్లపై తేల్చిచెప్పిన కవిత
- ఈ పోరు ఆగదు

02

## రాజకీయాల్లోకి వైఎస్సార్ మనవడు



- రాజారెడ్డి అరంగేట్రం ఖరారు
- నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంకేతాలు

02

## తిరుపతిలో మల్లారెడ్డి హల్ చల్



- స్వాగతం పలుకుతూ టీడీపీ ఎమ్మెల్యేల ఫ్లెక్సీలు
- దేశమంతా మల్లారెడ్డి యూనివర్సిటీలు

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,08,380 |
| 22 క్యారెట్ | 99,350 |
| సిల్వర్ (కేజీ) | 1,27,000 |

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదు

- రైతుల పక్షాన తమ గళాన్ని వినిపిస్తామన్న కేటీఆర్
- కవిత సస్పెన్షన్ పై స్పందించిన కేటీఆర్

03

## ఈ నెల 21 నుంచి దసరా సెలవులు

- 28 నుంచి అక్టోబర్ 5 వరకు జూనియర్ కళాశాలలకు..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ | 80,787.30 |
| నిఫ్టీ | 24,773.13 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర


| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.35 | 160.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.35 | 160.5 |
| రిటైల్ గుడ్డు ధర | 5.67 | 170.13 |




# ఎవరు అడ్డువచ్చినా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా

## కడుపులో విషం పెట్టుకుని అభివృద్ధిని అడ్డుకోవద్దు

### పదేళ్లలో అద్భుతమైన నగరంగా హైదరాబాద్

గోదావరి ఫేజ్ 2, 3 తాగునీటి పథక శంఖుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్

త్వరలోనే మహారాష్ట్ర సీఎంను కలుస్తా.. తుమ్మడిహట్టిపై చర్చిస్తా

బీఆర్ఎస్ వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం

02

**హైదరాబాద్, మహా:** రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కడుపులో విషం పెట్టుకుని అభివృద్ధిని అడ్డుకోవద్దని విపక్షాలకు సూచించారు. ప్రస్తుతం జంట జలాశయాల వల్లే హైదరాబాద్‌కు తాగునీరు అందుతోందని, గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే దానికి మూలం ఎల్లంపల్లి ప్రాజెక్టే అని రేవంత్ రెడ్డి తెలిపారు. నల్గొండ ప్రజల కోసమే మూసీనది ప్రక్షాళన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అక్కడి ప్రజలు కోరారని చెప్పారు. ఎవరు అడ్డు వచ్చినా ఈ పథకం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష


మహా జాతర నాటికి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి: రేవంత్ రెడ్డి

- సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి
- బాసర దేవాలయం అభివృద్ధిలో పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి

2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఉత్కంఠ

ఆధిక్యంలో ఎన్డీయే అభ్యర్థి.. క్రాస్ ఓటింగ్‌పై ఇండికూటమి ఆశలు



**న్యూఢిల్లీ, మహా :** ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి. అధికార ఎన్డీయే, ప్రతిపక్ష కూటముల మధ్య తీవ్రమైన పోరు నడుస్తోంది. అయితే, బీజేడీ, బీఆర్ఎస్ సహా మొత్తం 18 మంది ఎంపీలు ఎవరికి ఓటు వేస్తారన్న విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే ఎన్డీయే అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్.. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డిపై 439 324 ఓట్ల తేడాతో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నారు. ఇది అన్ని పార్టీల ఎంపీలు తమ పార్టీల విధానాలకు అనుగుణంగా ఓటు వేస్తే, ఇంకా నిర్ణయం తీసుకోని వారి ఓట్లు ఎవరికి వెళ్తాయో పరిగణనలోకి తీసుకోకుండా లెక్కిస్తే వచ్చిన లెక్క. బీజేడీ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి నలుగురు, అకాలీదళ్, జడ్‌పీఎం, వీవోటీటీపీ నుంచి ఒక్కొక్కరు, అలాగే ముగ్గురు స్వతంత్ర ఎంపీలు ఇప్పటికీ తమ మద్దతు ఎవరికి అనేది స్పష్టంగా వెల్లడించలేదు.

మిగతా 2లో

## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే...



- అవసరమైన వేళ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చు
- ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు మార్గదర్శకాలు జారీ

వివరాలు 2లో

## ప్రజాదర్బార్‌తో రోల్ మోడల్

- ప్రజాసమస్యల పరిష్కారానికి కంది వినూత్న ప్రయత్నం
- డాటా ఎంట్రీకి ఆధునిక టెక్నాలజీ వినియోగం
- క్లౌడ్ స్టోరేజీలో వివరాలు భద్రం .. ఎప్పటికప్పుడు అప్డేట్
- ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి కంది శ్రీనివాస రెడ్డి
- ఆధునిక టెక్నాలజీ అనుసంధానంపై ప్రజల హర్షం

వివరాలు 5లో





# ఎవరు అడ్డువచ్చినా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా



**హైదరాబాద్, మహా:** రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కడుపులో విషం పెట్టుకుని అభివృద్ధిని అడ్డుకోవద్దని విపక్షాలకు సూచించారు. ప్రస్తుతం జంట జలాశయాల వల్లే హైదరాబాద్‌కు తాగునీరు అందుతోందని, గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే దానికి మూలం ఎల్లంపల్లి ప్రాజెక్టే అని రేవంత్ రెడ్డి తెలిపారు. నల్గొండ ప్రజల కోసమే మూసీనది ప్రక్షాళన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అక్కడి ప్రజలు కోరారని చెప్పారు. ఎవరు అడ్డు వచ్చినా ఈ పథకం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించినప్పుడు సమన్వయంతో ముందుకెళ్తామని వివరించారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మాన్‌సాగర్ వద్ద గోదావరి ఫేజ్ 2, 3 తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులను చేపట్టనున్నారు. ప్రభుత్వ వాటా 40 శాతం, కాంట్రాక్టు కంపెనీ 60 శాతం నిధులతో ఈ పథకం అమలుకానుంది. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా గోదావరి ఫేజ్ 2, 3 తాగునీటి పథకాన్ని చేపడుతున్నారు. జలమండలి అధ్వర్యంలో నిర్మించిన 16 రిజర్వాయర్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. గోదావరి జలాలతో హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వల్లనే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగిందని ఆక్షేపించారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి ఆదిలాబాద్‌లోని తుమ్మిడి హట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై చర్చిస్తామని తెలిపారు. మూసీనది ప్రక్షాళన జరగకుండా కొందరు అడ్డుకుంటున్నారన్న సీఎం కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికే**

గోదావరి నది జలాల ద్వారా హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికి ఫేజ్ 2, 3 పనులకు శంకుస్థాపన చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ దాహార్తి తీర్చడానికి గోదావరి నది జలాల తాగునీటి పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఆనాడు నిజాం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారని పేర్కొన్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించడానికే మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి పోరాటాలు చేశారని గుర్తుచేశారు. రోజురోజుకి హైదరాబాద్ పరిధి విస్తరిస్తోన్న నేపథ్యంలో కృష్ణా జలాలను తరలించడం ద్వారా హైదరాబాద్ దాహార్తిని తీర్చవచ్చని ఆనాటి పాలకులు ఆలోచన చేశారని అన్నారు. వైఎస్ఆర్ పాలనలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు నీటిని తరలించినట్లు పేర్కొన్నారు.

**మూసీ ప్రక్షాళన ఎందుకు చేయకూడదో చెప్పాలి**


ఢిల్లీ ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన, గుజరాత్‌లో సబర్మతీ నది ప్రక్షాళన చేసినపుడు హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన ఎందుకు చేసుకోకూడదో చెప్పాలని బీజేపీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని అక్కసుతో ప్రతిపక్షాలు ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం వాళ్లను తిప్పి కొడుతుందని స్పష్టం చేశారు. బుద్వేల్ ప్రాంతం హైదరాబాద్‌కు గేట్ వే ఆఫ్ లాంటిదని అభిప్రాయపడ్డారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు ప్రణాళికలు చేశారు కాబట్టే హైదరాబాద్‌కు గొప్ప పేరు వచ్చిందని, 10 ఏళ్లలో హైదరాబాద్‌ను ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాలెయాదయ్య, రామ్మోహన్ రెడ్డి, అద్దంకి దయాకర్, ఛైర్మన్లు ఫహీం ఖురేషీ, కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో 90 శాతం ప్రజలకు లబ్ధి

## త్వరలోనే నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టులను భర్తీ చేస్తాం

### 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు.. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

### పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్




**హైదరాబాద్, మహా:** పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీలో చేరికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మన పార్టీ తలుపులు మూసి లేవు, తెరిచే ఉన్నాయి అని ఆమె అన్నారు. త్వరలోనే నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టులను భర్తీ చేస్తామని మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలో చాలా రోజుల నుండి ఉన్న వారికి 80శాతం అవకాశం ఉంటుందన్నారు. వేరే పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి వచ్చిన వారికి 20 శాతం అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామ, మండల, జిల్లా కమిటీల పూర్తి లిస్ట్ పీసీసీ వద్ద ఉందన్నారు. ఒక వారంలో లిస్ట్ అప్రూవ్ చేస్తామన్నారు. కొన్ని చోట్ల నుండి పేర్లు రావాల్సి ఉందని, అవి చూసుకొని లిస్ట్ విడుదల చేస్తామని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న మహేశ్ కుమార్ గౌడ్ ను ఆమె అభినందించారు. తాను ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు నెలలకు ఓసారి సమావేశం నిర్వహించడం శుభ పరిణామంగా చెప్పారు. జిల్లాల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేలా ప్లాన్ చేస్తామని ఆమె అన్నారు.

**పథకాలతో 90 శాతం ప్రజలకు లబ్ధి..**

పార్టీ కమిటీల్లో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఆమె సూచించారు. పార్టీ కమిటీల్లో 70 నుంచి 80 శాతం పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్నవారికి ఇవ్వాలని ఆమె కోరారు. మిగిలిన 20 శాతం పదవులు కొత్తగా చేరిన వారికి కట్టబెట్టాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థలకు వెళ్లాలని పార్టీ భావిస్తోందని ఆమె చెప్పారు. రేవంత్ రెడ్డి ఓసీ సామాజిక వర్గానికి చెందినవాడైనా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నారని ఆమె అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో 90 శాతం ప్రజలకు లబ్ధి కలుగుతోందని ఆమె అభిప్రాయపడ్డారు. వచ్చే నెల నుంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై పూర్తిగా దృష్టి పెడతామని ఆమె తెలిపారు. వచ్చే వారంలో డీసీసీ కమిటీలను పూర్తి చేస్తామని ప్రకటించారు. మూడు నెలల్లో గ్రామస్థాయి అధ్యక్షుల ఎంపికను పూర్తి చేస్తామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ నెల 15న కామారెడ్డిలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష

## మహా జాతర నాటికి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి: రేవంత్ రెడ్డి

### సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి

### బాసర దేవాలయం అభివృద్ధిలో పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి



**హైదరాబాద్, మహా:** మేడారం అభివృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు వివరించగా, మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి.. వంద రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద గిరిజన పండుగకు సంబంధించి నిర్మాణాలు పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో చారిత్రాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి..**

భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు అన్నీ సక్రమంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాల వారిగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని చెప్పారు. దీనితో పాటు బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే..

- అవసరమైన వేళ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చు
- ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు మార్గదర్శకాలు జారీ

**ఢిల్లీ, మహా:** బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే అదే సమయంలో ఆధార్ పౌరసత్వానికి మాత్రం ధ్రువీకరణ కాదని పేర్కొంది. అక్రమ వలసదారుల సమస్య దృష్ట్యా.. అవసరమైన వేళ ఎన్నికల కమిషన్ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చని వెల్లడించింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), ఏఐఎంఐఎం ఇతర పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల ధర్మాసనానికి తమ వాదనలు వినిపించాయి. దీనికి సంబంధించి నేడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి ఆధార్‌ను కూడా కమిషన్ ప్రకటించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో 12వ పత్రంగా పరిగణించాలని పేర్కొంది. ఇది 1950 నాటికి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా తీసుకొన్న నిర్ణయమని తెలిపింది. ఇప్పటికే ఈ జాబితాలో పాస్‌పోర్టు, బర్త్ సర్టిఫికెట్ వంటి 11 పత్రాలను ఐడీ ప్రూఫ్‌లుగా ఈసీ స్వీకరిస్తోంది. తమ ఆదేశాలు ప్రజలకు తెలిసేలా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలని దాని న్యాయవాది ద్వివేదికి సూచించింది.

# రాజకీయాల్లోకి వైఎస్సార్ మనవడు

## రాజారెడ్డి అరంగేట్రం ఖరారు

### నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు

### ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంకేతాలు



**కర్నూలు, మహా:** వైఎస్సార్ మనవడు, షర్మిల తనయుడు రాజారెడ్డి రాజకీయ అరంగేట్రం ఖరారైంది. సోమవారం అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకుని తల్లితో కలిసి రాజారెడ్డి ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకునే కార్యక్రమానికి బయలుదేరాడు. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం చేస్తే ఏపీ రాజకీయాల్లో పెద్ద సంచలనమే. ఇది వైసీపీ అధినేత జగన్ కు షాకే. అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంగా షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది.

## ఈ నెల 21 నుంచి దసరా సెలవులు

- 28 నుంచి అక్టోబర్ 5 వరకు జూనియర్ కళాశాలలకు..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో దసరా సెలవులను రాష్ట్రప్రభుత్వం సోమవారం ప్రకటించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు సెలవులు ఇస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ఉంటాయి. దసరా అనంతరం అక్టోబర్ 4వ తేదీన పాఠశాలలను తిరిగి ప్రారంభమవుతాయి. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ సెలవులు ఉంటాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకొని తమ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది.

# తగ్గేదెలే..

## బీసీ రిజర్వేషన్లపై తేల్చిచెప్పిన కవిత

### ఈ పోరు ఆగదు

**హైదరాబాద్, మహా:** బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు. ఇక రిజర్వేషన్ల అంశం ఇప్పుడు రాజకీయంగా మరింత కీలకమైంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని గడువు పెట్టినా.. ప్రభుత్వం సన్నద్ధం కాలేదు. రిజర్వేషన్ల వ్యవహారం సరిగా తేలకపోవడంతో మళ్లీ గడువు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ వేసింది. దీంతో లోకల్ బాడీ ఎలక్షన్స్ ఇప్పట్లో జరగబోవనే అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ పరిస్థితిని కవిత ఎత్తి చూపుతూ.. బీసీల హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నారు. ఆమె తెలంగాణ కాంగ్రెస్ పై మాత్రమే విమర్శలు కాకుండా.. జాతీయ నాయకత్వాన్ని కూడా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ఆమె ప్రశ్నించారు. ఇది కేవలం రాష్ట్రపరమైన అంశం కాదు, జాతీయస్థాయిలో బీసీల న్యాయం కోసం పెద్ద పంథాలో ఉద్యమించాల్సిన అవసరముందని సూచించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 781గా ఉంది, ఇందులో శిబు సోరెన్ మరణంతో సహా ఏడు ఖాళీలు ఉన్నాయి. బీజేడీకి చెందిన సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్‌కు చెందిన కే సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అయితే, జేపీఎం, వీవోటీటీపీ ఎంపీలు మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.

**జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆప్ మద్దతు**

ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చిన ఆప్ తమ 10 మంది ఎంపీల మద్దతును జస్టిస్ రెడ్డికి ప్రకటించింది. 11 మంది సభ్యుల వైసీపీ రాధాకృష్ణకు మద్దతు ప్రకటించింది. ఇది రహస్య ఓటింగ్ కాబట్టి, ఇరు పక్షాలు క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఎన్నికలను రాజ్యాంగం వర్సెస్ ఆరెస్సెస్ బీజేపీ పోరుగా అభివర్ణిస్తున్న ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అని చెప్తూనే ఇతర రాజకీయ కారణాలను ప్రస్తావిస్తూ టీడీపీ, వైసీపీ, జనసేన ఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఓట్లు అభ్యర్థిస్తున్నది. కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణికం ఠాగూర్ ఆదివారం వైసీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిథున్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మిమ్మల్ని జైలుకు పంపిన టీడీపీ, బీజేపీ అభ్యర్థికి ఓటేస్తారా? లేక రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాడుతున్న జస్టిస్ రెడ్డికి ఓటేస్తారా? అని ప్రశ్నించారు. ఫలితం ఎలా ఉన్నా, ఈ పోరులో విజయం సాధించాలని ఇండియా కూటమి పట్టుదలగా ఉంది. క్రాస్ ఓటింగ్ జరిగి తమకు విజయం లభిస్తుందని ధీమాగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 324 ఓట్లు వచ్చి ఓడిపోయినా.. ఓడిన అభ్యర్థికి లభించిన అత్యధిక ఓట్లు ఇవే అవుతాయి. 2002లో సుశీల్ కుమార్ షిండేకు 305 ఓట్లు లభించాయి. అప్పుడు గెలుపొందిన భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు వచ్చాయి. ఇది ఇప్పటివరకు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యంత గట్టి పోటీ.

**మాక్ పోలింగ్‌లో అధికార, విపక్షాలు**

ఈసారి ఎన్డీయే అభ్యర్థికి 500 ఓట్లు దాటే అవకాశం లేదు. 2022 ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు తమ ఓట్లు వేయకపోవడంతో జగదీప్ ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు వచ్చాయి. ఆయన కంటే ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఎం వెంకయ్య నాయుడు 516 ఓట్లు పొందారు. బీజేపీ ఇప్పటికే తన ఎంపీలకు ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో ఎలా ఓటు వేయాలో శిక్షణ మొదలుపెట్టింది. అటు, ప్రతిపక్షం సోమవారం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో మాక్ పోల్ నిర్వహించింది. దీని తరువాత, పార్లమెంట్ అనెక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విందు ఇచ్చారు. ఓటర్లు తమ ప్రాధాన్యతలను గుర్తించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక పెన్నులను సరఫరా చేస్తుంది. ఓటర్లు తమ బ్యాలెట్ పేపర్‌ను ఈ ప్రత్యేక పెన్నుతో మాత్రమే గుర్తించాలి, వేరే ఏ సాధనాన్ని ఉపయోగించినా చెల్లని ఓటుగా పరిగణిస్తారు.



# ఏఎన్ఎన్ కార్యాలయంలో బిందు స్టూడియోస్ టీమ్

## గణనాయక అష్టకంతో ప్రశంసలందుకున్న నిర్మాణ బృందం

మహా: తెలుగు మీడియా రంగంలో వేగంగా దూసుకెళ్తున్న ఏఎన్ఎన్ తెలుగు కార్యాలయాన్ని సోమవారం ప్రముఖ ఎంటర్ టైన్ మెంట్ మీడియా సంస్థ, గణనాయక అష్టకం పాటతో ప్రత్యేక ఒరవడి సంతరించుకున్న బిందు స్టూడియోస్ టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా ఏఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డితో బిందు స్టూడియోస్ సీఈవో ఎస్వీ రవి భేటీ అయ్యారు. గణనాయక అష్టకం ప్రయోగాత్మక వీడియో సాంగ్ చేయడంపై అభినందించారు. కార్యక్రమంలో బిందు స్టూడియోస్ టీమ్ తో పాటు డిజిటల్, బిజినెస్ హెడ్ రాకేష్ పాల్గొన్నారు.



# తిరుపతిలో మల్లారెడ్డి హల్ చల్

## స్వాగతం పలుకుతూ టిడిపి ఎమ్మెల్యేల ఫ్లెక్సీలు

### దేశమంతా మల్లారెడ్డి యూనివర్శిటీలు

**తిరుపతి, మహా:** తిరుపతిలో తెలంగాణ మాజీమంత్రి మల్లారెడ్డికి టిడిపి ఎమ్మెల్యేలు స్వాగత ఫ్లెక్సీలు కట్టగా, రాజకీయవర్గాల్లో సంచలనంగా మారాయి. తిరుపతి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు బారీగా ఫ్లెక్సీలు కట్టడంతో త్వరలో మల్లారెడ్డి తెలంగాణ టీడీపీ పగ్గాలు అందుకోబోతున్నారంటూ ప్రచారం జరిగింది. తన 73వ జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నానని, త్వరలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో మల్లారెడ్డి యూనివర్శిటీలు ఏర్పాటుచేయబోతున్నానన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదు

## రైతుల పక్షాన తమ గళాన్ని వినిపిస్తామన్న కేటీఆర్.. కవిత సస్పెన్షన్ పై స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, మహా:** ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించుకున్నట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ గళాన్ని వినిపించేందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండూ రైతాంగాన్ని వేధిస్తున్నాయని ఆరోపించారు. యూరియా సమస్యపై తాము 20 రోజుల ముందే హెచ్చరించినా, రెండు ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రాలేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల తరఫున నిరసన తెలిపేందు



కే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని వివరించారు. "మేము ఎన్డీఏకు గానీ, ఇండియా కూటమికి గానీ జవాబుదారీ కాదు. కేవలం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీ" అని ఆయన అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల బహిష్కరణను ఒక వేదికగా ఉపయోగించుకుని, తెలంగాణ రైతుల బాధలను దేశం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ పోరాటం కేవలం రైతుల సంక్షేమం కోసమేనని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**కవిత సస్పెన్షన్‌పై తొలిసారి పెదవి విప్పిన కేటీఆర్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో కవిత సస్పెన్షన్ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. "కవితపై మా పార్టీ చర్చించి చర్యలు తీసుకుంది. చర్యలు తీసుకున్న తర్వాత ఇక నేను మాట్లాడటానికి ఏమీ లేదు" అని ఆయన స్పష్టం చేశారు. కవితపై వేటు అనేది పార్టీ అంతర్గతంగా చర్చించి తీసుకున్న నిర్ణయమని, ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా తాను దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని ఆయన తేల్చి చెప్పారు.

# మోదీ-ట్రంప్ స్నేహబంధంపై అమెరికా నిపుణుల హర్షం

## చైనాకు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారంటూ మోదీపై ప్రశంసలు
## అమెరికా టారిఫ్‌లను తట్టుకుని దూసుకెళుతున్న భారత స్టాక్ మార్కెట్

**మహా :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య తాజాగా చోటుచేసుకున్న సానుకూల పరిణామాలను అమెరికా మీడియా, నిపుణులు ప్రశంసిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గడాన్ని ప్రముఖ నిపుణుడు గోర్డాన్ చాంగ్ స్వాగతించారు. ఈ పరిణామం భారత్, అమెరికా సంబంధాలలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, గేట్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ ఫెలో గోర్డాన్ చాంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అధ్యక్షుడు ట్రంప్ తన వైఖరిని కొంత మార్చుకున్నారు. ఇది మంచి పరిణామం. ఎందుకంటే మనం భారత్‌ను చైనా వైపు పోనివ్వకూడదు. ప్రధానమంత్రి మోదీ షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశానికి హాజరైనా, సైనిక కవాతుకు దూరంగా ఉన్నారు. పశ్చిమ దేశాలకు వ్యతిరేక కూటమిలో తాము భాగం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఆయన చైనాకు, ప్రపంచానికి పంపారు" అని చాంగ్ వివరించారు. రష్యా నుంచి ముడి చమురు కొంటున్న



ఇతర దేశాలను వదిలేసి, భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని టారిఫ్‌లు విధించడం అన్యాయమన్న భారత వాదనలో నిజం ఉందని అంగీకరించారు.

**దేశీయ పెట్టుబడుల ప్రాబల్యం**

అమెరికా టారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా లేదని ప్రముఖ అమెరికన్ పత్రికలు కథనాలు ప్రచురించాయి. గత ఆరు నెలల్లో ముంబై స్టాక్ మార్కెట్ సూచీలు 10 శాతం పెరిగాయని 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదించింది. "భారత మధ్యతరగతిలో పెరుగుతున్న విశ్వాసం, దేశీయ ఆర్థిక రంగం బలపడటమే ఈ వృద్ధికి కారణం" అని ఆ పత్రిక విశ్లేషించింది. భారత మార్కెట్లలో విదేశీ సంస్థల వా



# ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది?

- చర్లపల్లి డ్రగ్స్ కేసుపై సమగ్ర నివేదిక ఇవ్వండి
- అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు

**హైదరాబాద్, మహా:** చర్లపల్లిలో డ్రగ్స్ కేసు వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ఈ కేసుకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. డ్రగ్స్ వినియోగం, రవాణాపై మరింత నిఘా పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ, పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చర్లపల్లి డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీని క్షేత్రస్థాయిలో పరిశీలించి, 24 గంటల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు కార్యచరణ రూపొందించాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

# జీఎస్టీ ఎఫెక్ట్

**మహా, బిజినెస్ డెస్క్:** వస్తు సేవల పన్ను లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలతో చాలా రకాల వస్తువులు, వాహనాల ధరలు మారనున్నాయి. ఈ క్రమంలో కార్ల తయారీ కంపెనీలు ధరల తగ్గింపు ప్రకటనలు చేస్తున్నాయి. ఇప్పటికే దిగ్గజ కంపెనీలైన టాటా, మారుతీ, హ్యూందాయ్ వంటివి ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించగా తాజాగా జర్మనీ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఆడి సైతం జీఎస్టీ రేట్ల కోత ప్రయోజనాలను తమ వినియోగదారులకు అందిస్తున్నట్లు ప్రకటించింది. తమ కంపెనీకి చెందిన కారు మోడల్ బట్టి ధరలు తగ్గిస్తున్నట్లు తెలిపింది. రూ.2.60 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.7.80 లక్షల వరకు ఈ తగ్గింపు ఉండనుందని ఆడి ఇండియా వెల్లడించింది. కొత్త ధరల ప్రకారం ఆడి ఎస్‌యూవీ క్యూ3 పై రూ.3 లక్షల వరకు ధర తగ్గుతుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.46.14 లక్షలుగా ఉండగా జీఎస్టీ తగ్గింపు తర్వాత ఈ రేటు రూ.43.07 లక్షలకు దిగివస్తుందని కంపెనీ పేర్కొంది. అలాగే టాప్ ఎండ్ మోడల్ ఎస్‌యూవీ క్యూ8 కారు ప్రారంభ ధర రూ.1.18 కోట్లుగా ఉండగా అది రూ.1.10 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. వీటితో పాటుగా సెడాన్ ఏ4, ఏ6 మోడళ్లతో పాటు ఎస్‌యూవీ క్యూ5, క్యూ7 ధరలు సైతం భారీగా తగ్గిస్తున్నట్లు తెలిపింది.

# కమర్షియల్ టాక్స్, మైనింగ్ శాఖల రాబడుల్లో పెరుగుదల

## ఇతర శాఖల్లో ఆదాయ పెరుగుదలకు కమిటీలు

**సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులు వేగవంతం చేయండి**

**ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్, మహా :** కమర్షియల్ టాక్స్ శాఖలో 4.7 శాతం, మైన్స్ శాఖలో 18.6 శాతం పెరుగుదల కనిపిస్తున్నది ఇతర శాఖల్లో ఆదాయ సమీకరణలో వెనుకబాటు కనిపిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ పూడిక తీత పనులతో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది, ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందనీ మంత్రి ఉత్తమ్ వివరించారు. మొదట ఒక ప్రాజెక్టులో పూడికతీత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను పూర్తిగా ట్రైబల్ ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని మంత్రులు సూచించారు. గిరిజనులకు యంత్ర సామాగ్రి అందుబాటులో ఉండదు ఈ నేపథ్యంలో ఐటీడీఏలోని ఇంజనీరింగ్ విభాగం యంత్ర సామాగ్రి సహాయం అందించాలని మంత్రులు సూచించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైన్స్ డైరెక్టర్ శశాంక, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 22 మందితో బీజేపీ రాష్ట్ర కార్యవర్గం

- ఎనిమిది మంది ఉపాధ్యక్షులు
- ముగ్గురు ప్రధాన కార్యదర్శులు
- ఎనిమిది మంది కార్యదర్శులు
- ఖరారు చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

**హైదరాబాద్, మహా :** బీజేపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచదర్ రావు ప్రకటన జారీ చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య. దర్శులుగా గౌతమ్ రావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను నియమించారు. ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, చిట్ల జయశ్రీ, కొల్లి మాధవి, కల్యాణ్ నాయక్, రఘునాథ్ రావు, బండ కార్తీకారెడ్డిలను నియమించారు. కార్యదర్శులుగా ఓఎస్ రెడ్డి, కొప్పు భాష, భరత్ ప్రసాద్, బండారు విజయలక్ష్మి, స్రవంతి రెడ్డి, కరణం పరిణిత, బద్దం మహిపాల్ రెడ్డి, తూటుపల్లి రవికుమార్లను ప్రకటించారు. కోశాధికారిగా దేవకీ వాసుదేవ్ను నియమించగా సహ కోశాధికారిగా విజయ్ సురానా జైన్ ను నియమించారు. ప్రధాన అధికార ప్రతినిధిగా ఎన్ వీ సుభాష్‌ను ప్రకటించారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా బస్వాపురం లక్ష్మీనర్సయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతికిరణ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నేనావత్ రవినాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార జగన్మోహన్ సింగ్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులతో పాటు మరో నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో పాటు లీగల్, ఇంటలెక్చువల్ సెల్ తదితర విభాగాల కన్వీనర్ల నియామకంపై త్వరలోనే రెండవ జాబితా విడుదల కానుందని పార్టీ వర్గాలు తెలిపాయి.



# కాళోజీ కథల పుస్తకం ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం సచివాలయంలో సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యంలోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, కవి యాకుబ్ , ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలి

- గుడ్ల సరఫరాలో లోపాలుంటే చర్యలు తప్పవు
- పాల సరఫరా లోపంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క
- గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ లేనిపక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేస్తామని వార్నింగ్
- మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష

**హైదరాబాద్, మహా:** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గుడ్లు, పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలామృతం సరఫరాపై సమీక్ష జరిపారు. అధికారుల నివేదిక ప్రకారం పాలు మినహా మిగిలిన వస్తువులన్నీ 98 శాతం పైగా సరఫరా అవుతుండగా, పాలు మాత్రం గత నెలలో 58 శాతం



మాత్రమే సరఫరా అయ్యాయని తెలిపారు. పాల సరఫరా లోపంపై మంత్రి సీరియస్‌గా స్పందించి, పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. గుడ్ల సరఫరా విషయంలో మంత్రి సీతక్క అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. 5 జిల్లాలు మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు టెండర్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలియజేశారు. గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ తప్పనిసరి అని మంత్రి స్పష్టం చేస్తూ, ప్రతి పది రోజులకు ఒకసారి ఏజెన్సీలు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

**త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం ప్రారంభించేలా చర్యలు..**

1261 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి లక్ష్యాన్ని నిర్ణయించగా, 1181 కేంద్రాలకు స్థలాలు గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి లోపు భవనాల నిర్మాణం పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ నెల 19, 20 తేదీల్లో ప్రభుత్వ ఉద్యోగినులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో మహిళా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, మహిళల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖలో జరుగుతున్న పనుల పురోగతిపై, అమలవుతున్న పథకాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.

# బీఆర్ఎస్ వైఖరి ఆత్మహత్యాసదృశ్యం

## సీపీఐ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మహా :**

ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికలలో బిఆర్ఎస్ తటస్థ వైఖరి తీసుకోవడం అత్యంత విచారకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అవుతుందని విమర్శించారు. తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సహకరించిన వ్యక్తి అని, అనేక చారిత్రాత్మక తీర్పులు ఇచ్చిన న్యాయకోవిదుడు అని అన్నారు. అలాంటి వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తుంటే తటస్థంగా ఉండడమంటే బిఆర్ఎస్ ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందని నారాయణ విమర్శించారు. తెలంగాణ పేరు చెప్పి, ప్రజల సెంటిమెంట్ ఉపయోగించుకొని కెసిఆర్



రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని, అలాంటిది తెలంగాణ బిడ్డకు ఓటు వేయకుండా గైర్హాజరవడమంటే తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని ధ్వంసం చేయడమే అవుతుందన్నారు

మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
ANN SCHOOL OF JOURNALISM TELUGU ESTD.2025
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.



గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
అడ్మిషన్లు ప్రారంభమైనవి
అప్లికేషన్‌కు ఆఖరుతేదీ - సెప్టెంబర్ 12
తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 22
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూర్తైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్ కు ఇంటర్న్‌షిప్ అవకాశం.. రికమండేషన్ లెటర్
HURRY UP! LIMITED TIME త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT: +91 74369 39999
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE: WWW.ANNSCHOOLOFJOURNALISM.COM

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO: APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919




ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు



# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం

## సివిల్స్ ప్రిపరేషన్‌కు రూ. లక్ష సాయం

సివిల్స్ కలలు నిజం చేసుకునేందుకు.. పేదరికం అడ్డుకావొద్దని తెలంగాణ ప్రభుత్వ పథకం

అర్హతలు, దరఖాస్తు, పూర్తి వివరాలు ఇవిగో...

**సివిల్ సర్వీసెస్ ఉద్యోగం సాధించాలంటే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే జాతీయ పరీక్ష రాయాలి. ఈ ఉద్యోగాలు దేశానికి పునాది వంటివి. లక్షలాది మంది కలలు కనే ఈ ఉద్యోగాలకు ఎంపిక కావాలంటే, నిరంతర కృషి, సరైన ప్రణాళిక, మరియు కఠోర శ్రమ అవసరం. అయితే కలలు కనే వారిలో సగం మంది యూపీఎస్సీ పరీక్షలు కూడా రాయలేక పోతుంటారు. సివిల్ సర్వీసెస్‌కు సన్నద్ధమయ్యేందుకు అయ్యే ఖర్చును భరించే స్తోమత లేక ఏటా వేలాది మంది తమ కోరికను చంపుకుంటారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ సివిల్ సర్వీసెస్ కోరికను చంపుకోవద్దనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'.**

### తెలుగు రాష్ట్రాల నుంచి ఎంత మంది సివిల్స్ రాస్తున్నారు?

ఏటా దేశవ్యాప్తంగా 13 నుంచి 15 లక్షల మంది అభ్యర్థులు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అప్లై చేస్తున్నారు. వీరిలో రెండొంతుల మంది పరీక్షలకు హాజరు కావడంలేదు. ప్రిలిమ్స్ పరీక్ష రాసినవారిలో సుమారు 10 శాతం మంది మెయిన్స్‌కు అర్హత సాధిస్తున్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి 400 500 మంది ఉంటున్నారు. 2024లో సివిల్ సర్వీసెస్ పరీక్షకు 13.4 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 5.83 లక్షల మంది మాత్రమే ప్రిలిమ్స్‌కు హాజరయ్యారు. వీరిలో 14,627 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. మెయిన్స్, ఇంటర్వ్యూలో నెగ్గి చివరికి 1,009 మంది విజేతలుగా నిలిచారు.

### సరైన కోచింగ్ లేక విఫలం

తెలంగాణ నుంచి ఏటా వేలాది మంది విద్యార్థులు యుపిఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరవుతున్నారు. అయితే, సరైన కోచింగ్ లేకపోవడం వల్ల వారిలో చాలా మంది విఫలమవుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షకు సన్నద్ధం అయ్యేందుకు సహాయం చేయడానికి 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం ప్రారంభించారు. దీని ద్వారా అందజేసే లక్ష రూపాయల సాయం.. మెయిన్స్ పరీక్షకు కోచింగ్ తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తు విధానం

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థి మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడీతో మొదట రిజిస్టర్ చేసుకోవాలి. సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థ ఏటా దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తుల స్వీకరణ తేదీలను వెబ్‌సైట్ ద్వారా, మీడియా ద్వారా ప్రకటిస్తుంది. సింగరేణి వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకొని రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి.

### రాజీవ్ సివిల్స్ అభయహస్తం - ముఖ్యమైన వెబ్‌సైట్ లింకులు

**సింగరేణి కాలరీస్ వెబ్‌సైట్:**
https://scclmines.com/scclnew/index.asp

### అర్హత సాధిస్తే లక్ష

యుపిఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థుల శిక్షణ కోసం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ. 1 లక్ష అందిస్తారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన అభ్యర్థులకు మరో లక్ష రూపాయల సాయం అందిస్తారు. సింగరేణి కాలరీస్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ముఖ్య వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకోండి..

### సివిల్స్ అభయహస్తం పథకానికి కావాల్సిన పత్రాలు

- యుపిఎస్సీ సివిల్స్ పరీక్ష అప్లికేషన్ ఫామ్
- యుపిఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష హాల్ టికెట్
- ఆధార్ కార్డ్.. బ్యాంక్ అకౌంట్ వివరాలు
- బ్యాంక్ నుంచి మ్యాండేట్ ఫామ్
- బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ
- తెలంగాణ డొమిసైల్ సర్టిఫికేట్ (నివాస ధ్రువీకరణ పత్రం)
- ఆదాయ ధ్రువీకరణ పత్రం
- కుల ధ్రువీకరణ పత్రం.. పాస్‌పోర్ట్ సైజు ఫోటో

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం అంటే ఏమిటి?

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సాయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థుల శిక్షణ కోసం రూ.1 లక్ష అందిస్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జూలై 20న ఈ పథకాన్ని ప్రారంభించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ పథకానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యకలాపాల్లో భాగంగా ఈ పథకానికి అవసరమైన నిధులను కేటాయిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సివిల్స్ పరీక్షల సన్నద్ధతలో వెనుకబడిన అభ్యర్థులకు చేయూతనివ్వడమే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం లక్ష్యం.

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం అర్హతలు

- అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర నివాసి అయుండాలి.
- యుపిఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల యువత ఈ పథకానికి అర్హులు.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షలకు మించకూడదు.
- గతంలో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొంది ఉండకూడదు.
- సింగరేణి ఉద్యోగుల పిల్లలు, సమీప ప్రాంతవాసుల పిల్లలకు ప్రాధాన్యం ఉంటుంది.

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఏంటి? ఎలా?

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు అందుతాయి? యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ పథకం ద్వారా రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ ఆర్థిక సహాయం అభ్యర్థులకు కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఫీజు, పుస్తకాలు, ఇతర పోటీ పరీక్షల సన్నద్ధత ఖర్చుల కోసం ఉపయోగపడుతుంది. మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు అదనంగా రూ. 1 లక్ష సాయం కూడా అందించే అవకాశం ఉంది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక అభ్యర్థికి ఒకసారి మాత్రమే ఆర్థిక సాయం అందిస్తారు.

### ఢిల్లీలో కోచింగ్ తీసుకునే వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం వర్తిస్తుందా?

వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా సివిల్స్ మెయిన్స్‌కు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తారు. ఈ లక్ష రూపాయలను ఉపయోగించుకొని ఎక్కడైనా కోచింగ్ తీసుకోవచ్చు. అభ్యర్థి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి.

### సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు కోచింగ్ తీసుకునే వారికి ఈ పథకం వర్తిస్తుందా?

తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ పరీక్షకు హాజరయ్యే వారందరికీ ఈ పథకం వర్తించదు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులై, మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి మాత్రమే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కింద లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. అభ్యర్థులు ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారై ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షల కంటే తక్కువగా ఉండాలి.

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం-2025


తెలంగాణ రాష్ట్రం నుంచి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 178 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద రూ. 1 లక్ష సాయం అందించారు. అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెక్కులు అందజేశారు. సివిల్స్ మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం తెలిపారు.

### 2024లో 140 మందికి రూ. లక్ష చొప్పున సాయం

2024లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద 140 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని సింగరేణి కాలరీస్ అందించింది. 20 మంది అభ్యర్థులు మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెలంగాణ యువతకు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఇది రాష్ట్రం నుంచి మరింత మంది సివిల్ సర్వెంట్లు రావడానికి దోహదపడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు.

### పథకం ప్రయోజనాలు

- ఈ పథకం తెలంగాణలోని నిరుద్యోగ యువతకు యుపిఎస్సీసీ పరీక్షల్లో రాణించడానికి ఒక మంచి అవకాశం.
- ఆర్థిక ఇబ్బందుల వల్ల కోచింగ్ తీసుకోలేని వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఎంతగానో ఉపయోగపడుతుంది.
- పేదరికం పరీక్ష రాసేందుకు అడ్డం కాదు
- ఆర్థికంగా వెనుకబడిన యువతకు భరోసాను కల్పించి, సివిల్ సర్వీసెస్ పట్ల ఆసక్తిని పెంచుతుంది.



## ఆటోకార్మికుల సంక్షేమం కోసం యూనియన్ బాధ్యతలు నిర్వర్తిస్తుంది

**బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్**

**బెల్లంపల్లి, మహా :** ఆటో కార్మికుల సంక్షేమం కోసం బెల్లంపల్లిపట్టణ ఆటోయూనియన్ బాధ్యతలు నిర్వర్తిస్తుందని బెల్లంపల్లి యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ వెల్లడించారు.సోమ వారం రోజున బెల్లంపల్లి కెమికల్ లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఆటో పాయింట్ ఆటోడ్రైవర్లసమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రి బెల్లంపల్లి పట్టణంలో ఆటోలునడుపుతున్నఆటో డ్రైవర్లకు ఆటో యూనియన్ ద్వారా ఉచితంగా యూనియన్ ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు.పట్టణం నుండి ప్రభుత్వ 100 పడకలఆసుపత్రికి వస్తున్నటువంటి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్ల




బాధ్యత అని, పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను ఆటోల ద్వారా రాత్రింబవళ్లు వారి గమ్యస్థానాలకు చేరవేరుస్తున్నామని, ప్రయాణికులను మన కుటుంబ సభ్యులుగా భావించాలన్నారు. పట్టణ ఆటోయూనియన్ అధ్యక్షులు కట్టకుమార్,బెల్లంపల్లి పట్టణ వైస్ ప్రెసిడెంట్ బబ్లు తోపాటు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు వెంటనే వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలి

**బెల్లంపల్లి,మహా:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బిఎంకెయ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సోమవారం రోజు సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్ల డుతూ వ్యవసాయ కార్మికులు మరియు ఉపాధి కూలీలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడు తున్నారని వారి సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి స స్యలను పరిష్కరించాలని,కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రెండులక్షలడెబ్బైవేల కోట్లు కేటాయించిన సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు 700 రూపా యల కూలి ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని,కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని,సమగ్ర కేంద్ర వ్యవ సాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి పటిష్టవంతంగా అమలు జరపాలని, ఎస్సీ ఎస్టీ బీసీ బడుగుబలహీన వర్గాలపై మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని,రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ. 12000/ ఇవ్వాలని, సామాజిక పెన్షన్లను రూ.4000 ,వికలాంగుల పెన్షన్ రూ.6000 కు పెంచాలని,అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ నెలకురూ. 6000 పెన్షన్ ఇవ్వాలని, మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద అమలు జరిపిన నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని, పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లుమంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ..25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు మహిళలకు,ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు,జిల్లాకార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం తదితరులు పాల్గొన్నారు.

## సీయంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన లబ్దిదారులకు అందించారు. మొత్తం మూడు లక్షల ఆరువేల విలువ గల 8 చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో అందించారు.ఇప్పటి వరకు మొత్తం కోటి పది లక్షల కు పైగా విలువైన చెక్కులను అందించినట్టు తెలిపారు.సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, గుడిపెల్లి నగేష్, బొమ్మ కంటి రమేష్,బండారి సతీష్, సంద నర్సింగ్, రామ్ కుమార్, జాఫర్ అహ్మద్,దర్శనాల ఏవన్,ఎం.ఏ షకీల్, కిజర్ పాషా, నాగర్కర్ శంకర్, శ్రీలేఖ ఆదివాసీ, దేశెట్టి ప్రభావతి, ఆలం రూప రోస్లిన్, కందుల సుకేందర్,తమ్మల చందు, జాదవ్ శ్రవణ్ నాయక్,అల్లూరి నారాయణ్ రెడ్డి,ఎల్మ రామ్ రెడ్డి, బేదొడ్కర్ మోతిరామ్,మానే శంకర్, రాకేష్,మోర ఆశన్న,మొహమ్మద్ రఫీక్,అడ్డి వెంకట్ రెడ్డి,కాటిపెల్లి మహిపాల్ రెడ్డి,రాహుల సోమన్న, పోతా రెడ్డి, రమేష్, బండారి చిన్నయ్య, మహమూద్,సిడం ఇస్తారీ,దర్శనాల అశోక్,సామ లింగ రెడ్డి,మారుతీ, రతన్, షేక్ మన్సూర్ అహ్మద్,తోఫిక్,లంక సుదర్శన్,బడాల రాజా రెడ్డి,దర్శనాల చంటి,వామన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కేంద్రంలో పెట్రోల్ బాటిల్‌తో మల్లప్ప నిరసన

**పోలీసుల రంగ ప్రవేశం సమస్య పరిష్కారం.?**

**నేడు విద్యుత్ స్తంభాలు తొలగిస్తామన్న ఏఈ**

**రంగారెడ్డి జిల్లా మహా:** మంచాల మండలం విద్యుత్ కేంద్రంలో జాపాలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లప్ప పొలంలో విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా స్తంభాలను పాతారని, గత మూడు రోజుల క్రితం మంచాల విద్యుత్ ఏఈ బాజీసింగ్ కు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకపోయింది. గత మూడు రోజులుగా ఏఈ స్పందించట్లేదని, పెట్రోల్ బాటిల్ తో సబ్ స్టేషన్లో నిరసనకు దిగాడు. ఏ.ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన పొలంలో స్తంభాలు పాతాడని ఆరోపించాడు. తన పొలంలోని విద్యుత్ స్తంభాలను తొలగించకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడుతానని ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న



పోలీసుల రాకతో సమస్య తాత్కాలికంగా సర్దుమనిగింది. నేడు (మంగళవారం) తన పొలంలోని విద్యుత్ స్తంభాలను తొలగిస్తామని, ఏ.ఈ బాజీ సింగ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

- డాటా ఎంట్రీకి ఆధునిక టెక్నాలజీ వినియోగం
- క్లౌడ్ స్టోరేజీలో వివరాలు భద్రం
- ఎప్పటికప్పుడు అప్డేట్
- ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి- కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా:** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్ లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని నలుమూలలనుండి ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారందరితో ప్రజాసేవాభవన్ కిక్కిరిసిపోయింది. ప్రజలు తమ సమస్యలను కంది శ్రీనివాస రెడ్డి కి వివరించి వినతి పత్రాలు అందించారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించారు. పలు సమస్యలపై ప్రజలిచ్చిన దరఖాస్తులను మంత్రులు ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి గారు తెలిపారు.ప్రతీ వారం నిర్వహించే ప్రజాదర్బార్ లో ప్రజలు తమ సమస్యలు తెలియపరిచి సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఇప్పటినుండి నిర్వహించే ప్రజాదర్బార్ లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రజలు సమర్పించే ప్రతి అర్జీని అక్కడే స్కాన్ చేసి క్లౌడ్ స్టోరేజీలో భద్రపరచే విధానాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతి అప్లికేషన్ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ప్రత్యేక ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా మానిటరింగ్ చేస్తామన్నారు. ఈ విధానం ద్వారా అర్జీలు పోవడం, ఆలస్యం కావడం వంటి సమస్యలు లేకుండా సమర్థవంతంగా పరిష్కారాలు అందించడానికి అవకాశముంటుందని వివరించారు. సాంకేతికత ఆధారంగా ప్రజా సేవలను అందించేందుకు తీసుకున్న ఈ కొత్త ప్రయత్నం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అటు ప్రజలు తమ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, గుడిపెల్లి నగేష్, బొమ్మకంటి రమేష్,బండారి సతీష్, సంద నర్సింగ్, రామ్ కుమార్, జాఫర్ అహ్మద్,దర్శనాల ఏవన్,ఎం.ఏ షకీల్, కిజర్ పాషా, నాగర్కర్ శంకర్,శ్రీలేఖ ఆదివాసీ, దేశెట్టి ప్రభావతి, ఆలం రూప రోస్లిన్, కందుల సుకేందర్,తమ్మల చందు, జాదవ్ శ్రవణ్ నాయక్,అల్లూరి నారాయణ్ రెడ్డి,ఎల్మ రామ్ రెడ్డి, బేదొడ్కర్ మోతిరామ్,మానే శంకర్, రాకేష్, మోర ఆశన్న,మొహమ్మద్ రఫీక్,అడ్డి వెంకట్ రెడ్డి, కాటిపెల్లి మహిపాల్ రెడ్డి,రాహుల సోమన్న, పోతా రెడ్డి, రమేష్, బండారి చిన్నయ్య,మహమూద్,సిడం ఇస్తారీ,దర్శనాల అశోక్,సామ లింగ రెడ్డి,మారుతీ, రతన్, షేక్ మన్సూర్ అహ్మద్,తోఫిక్,లంక సుదర్శన్,బడాల రాజా రెడ్డి,దర్శనాల చంటి,వామన్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల స్పందన**

కంది శ్రీనివాస రెడ్డి కి సమస్యలు చెప్పుకుంటే తీర్చేందుకు పని చేస్తడని తమ ఊరిలో చెబితే వచ్చినట్టు సిర్సన్నకు చెందిన ఓ మహిళ చెబుతోంది. దరఖాస్తు ఇచ్చినానని ఇక్కడ ఇంత మందిని చూస్తుంటే తనకు కూడా పని జరుగుంతుందన్న నమ్మకమేర్పడిందన్నారు.. తప్పకుండా కంది శ్రీనన్న తమమా కోసం పని చేస్తడని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చినట్టు మరో మహిళ తెలిపింది . శ్రీనన్నమీద నమ్మకముందని తనకు ఇల్లు కావాలని దరఖాస్తు పెట్టుకున్నట్టు చెప్పింది. శ్రీనన్న మీద నమ్మకంతోనే కాబట్టే చాలామంది వస్తున్నట్టు చెప్పారు.ఎవరికి ఏ కష్టమొచ్చినా కంది శ్రీనివాస రెడ్డి మా అందరికి ఒక భరోసా. ఒక అండ అని మరి కొందరన్నారు. మంచిగా మాట్లాడుతాడని తమ కోసం పని చేస్తడని అన్నారు. డు.కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ కు వస్తే ఇల్లు మర్చి పోతమని ఇంకొందరు చెప్పారు. ఇక్కడికి వచ్చినోళ్లను మంచిగ చూసుకుంటారన్నారు. నీల్లిస్తరు, చాయి పోస్తరు. ఒంటిగంటయితే మంచి భోజనం పెడ్తరు. అట్లాగే తమ కష్టసుఖాలు కూడా తెలుసుకుని సాయం చేస్తడని చెప్పారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రజావాణిలో భాగంగా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాలకు చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, ప్రస్తుతం కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన



సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవాభవన్‌లో చేరికల సందడి

**ఆదిలాబాద్ పట్టణం 12వ వార్డు, జైనథ్ మండలం నిరాల నుండి తరలివచ్చిన ప్రజలు**
**కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు**
**కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికిన కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ మహా :** రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్ లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఆలం రూప ఆధ్వర్యంలో 12వ వార్డ్ నుండి పలువురు మహిళలు, జైనథ్ మండలం నిరాల నుండి మనోజ్ ఆధ్వర్యంలో పలువురు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీ లో చేరేందుకు రావడం శుభ పరిణామమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.అందరి కలిసికట్టుగా శ్రమించి పార్టీ విజయం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, గుడిపెల్లి నగేష్, బొమ్మకంటి రమేష్,బండారి సతీష్, సంద నర్సింగ్, రామ్ కుమార్, జాఫర్ అహ్మద్,దర్శనాల ఏవన్,ఎం.ఏ షకీల్, కిజర్ పాషా, నాగర్కర్ శంకర్, శ్రీలేఖ ఆదివాసీ, దేశెట్టి ప్రభావతి, ఆలం రూప రోస్లిన్, కందుల సుకేందర్,తమ్మల చందు, జాదవ్ శ్రవణ్ నాయక్,అల్లూరి నారాయణ్ రెడ్డి,ఎల్మ రామ్ రెడ్డి, బేదొడ్కర్ మోతిరామ్,మానే శంకర్, రాకేష్,మోర ఆశన్న,మొహమ్మద్ రఫీక్,అడ్డి వెంకట్ రెడ్డి,కాటిపెల్లి మహిపాల్ రెడ్డి,రాహుల సోమన్న, పోతా రెడ్డి, రమేష్, బండారి చిన్నయ్య,మహమూద్,సిడం ఇస్తారీ,దర్శనాల అశోక్, సామ లింగ రెడ్డి,మారుతీ, రతన్, షేక్ మన్సూర్ అహ్మద్,తోఫిక్,లంక సుదర్శన్,బడాల రాజా రెడ్డి,దర్శనాల చంటి,వామన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను విన్నవిస్తూ అర్జీలు

**అర్జీల పరిష్కారానికి ఆదేశాలు.. జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి



సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**జైనూర్ మహా :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామన్య ప్రజలకు మేలుచేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ జిల్లా కార్యదర్శి కేంద్రే సుబోథ్ అన్నారు. పలు వస్తువులపై జీఎస్టీ తొలగించడంతో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలోని కొమురం భీం చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు.వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ



జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా-బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షణీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.. చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**

**రంగారెడ్డి జిల్లా మహా:** గ్రామ పంచాయతీ కార్మికులకు, రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని చేవెళ్ల డివిజన్ ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికులు గత రెండు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో విధులు బహిష్కరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ చేవెళ్ల మండల కార్యదర్శి చాకలి మల్లయ్య, షాబాద్ మండల అధ్యక్షులు బర్క సత్తయ్య, ఉపాధ్యక్షులు రాములు, అంతమ్మ, సాయిలు, లక్ష్మయ్య, చేవెళ్ల డివిజన్లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## అడా ప్రాజెక్ట్ ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**సిర్పూర్ మహా :** కొమరం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అడా ప్రాజెక్టును సోమవారం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ స్థానిక నీటిపారుదల శాఖ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అడా ప్రాజెక్ట్ను గత కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించిందని గుర్తుచేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్ట్ పట్ల ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగి, నియోజకవర్గానికి అవసరమైన నిధులు కేటాయించకపోవడం బాధాకరమని విమర్శించారు. జిల్లా ఇంచార్జి మంత్రితో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.40 లక్షల నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం కోసం మరిన్ని నిధులు తెప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు కట్టడం మాత్రమే కాకుండా వాటిని కాపాడి, ప్రజలకు ఉపయోగపడేలా చేయడం కూడా కాంగ్రెస్ పార్టీ ధర్మమని శ్యామ్ నాయక్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో దుర్గం సోమయ్య, సోమశేఖర్, మోడెం సుదర్శన్, దీపక్ ముండే, ఎండీ నిజాం, రాపర్తి మురళి, గోగర్ల రాజేష్, విశ్వనాథ్, తిరుపతి పాల్గొన్నారు.

# భూములు పోతే మా బతుకులు ఆగం

- సన్నకారు రైతుల పొట్ట కొట్టకండి
- శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై భూ నిర్వాసితుల ఆందోళన
- త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని రోడ్డెకిన్న రైతన్నలు
- భూ నిర్వాసితులకు అండగా రాష్ట్ర రైతు సంఘం నాయకులు
- వద్దురా నాయన... త్రిబుల్ ఆర్ రోడ్డు అంటూ ఆవేదనతో రైతన్నల నినాదాలు



**ఆమనగల్లు, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం మార్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలకొండపల్లి, ఆమనగల్లు,మాడుగుల మండలాల భూ భాదిత రైతులు, ప్రజా సంఘాల నాయకులు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు.ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం పనులు చేపట్టేందుకు ఇటీవల హెచ్ఎండీఏ ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయడంతో, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాల చెన్నంపల్లి, పోలేపల్లి, సింగంపల్లి, చంద్రధన, గౌరిపల్లి, వెంకట్రావుపేట గ్రామాల రైతుల్లో ఆందోళన మొదలైంది. రాష్ట్ర రైతు సంఘం నాయకులు ట్రిపుల్ ఆర్ సౌత్ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు.భూములు పోతే మా బతుకులు ఆగిపోతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వడానికి సిద్ధం లేము అని రైతులు స్పష్టం చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వైపు ర్యాలీగా బయలుదేరి ఆందోళన కొనసాగించి, వినతిపత్రం అందజేశారు.రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి మాట్లాడుతు వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని... కావాలనే పేద రైతుల భూములు కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.బడా బాబులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని,కొందరి పెద్దల స్వార్థం కోసం పాత అలైన్మెంట్ మార్చి కొత్త అలైన్మెంట్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమన్నారు..వద్దురా నాయన ట్రిపుల్ ఆర్ రోడ్డు అంటూ నినాదాలు చేస్తూ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని రైతులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా జంగారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు పగడాల యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, ప్రజాసంఘాల నాయకులు పిప్పళ్ళ శివశంకర్, గుమ్మడి కురుమయ్య, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను, ప్రజా సంఘాల నాయకులు పరమేష్, శివగల రమేష్,దుబ్బ చెన్నయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, భూ నిర్వాసితులు తిరుపతి,రాజు, కృష్ణ, లక్ష్మయ్య, జ్యోతి, రాఘవేందర్,జంగమ్మ, బలరాం,రాకేష్,శంకర్,రవీందర్,చెన్నయ్య యాదమ్మ, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10వ తుది ఓటర్ జాబితా విడుదల..!

**జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్**

**రంగారెడ్డి జిల్లా :** రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల



సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీ.ఈ.ఓ రంగరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎన్. మహేష్, ఆవుల యాదయ్య, కె.రాజ్ కుమార్, బిఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్, బిజెపి నుండి కె.అనంతయ్య గౌడ్, అంబాజీ శ్రీనివాస్,సిపిఐ(యం) నుండి పగడాల యాదయ్య, సిపిఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టిడిపి నుండి జె. రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జర్నలిస్టుల హెల్త్ క్యాంపు

**ఐక్యత చైర్మన్ సుంకిరెడ్డి**



**ఆమనగల్లు, మహా:** కల్వకుర్తి నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యత ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి,మాడుగుల మండలాల్లో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం, సంక్షేమంకోసం ఈనెల 13న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడిహబ్ సహకారంతో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం నందు హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ క్యాంప్ఏ ర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

# పవర్ గ్రిడ్ అలైన్‌మెంట్ మార్చాలని బాధిత రైతుల దీక్షలు

**ఆమనగల్లు,మహా :** కడ్తాల్ మండల కేంద్రం సమీపం నుండి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బీదర్ పవర్ గ్రిడ్ అలైన్మెంట్ మార్చి పేద రైతుల భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సోమవారం బాధిత రైతులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి 1015 కిలోమీటర్ల దూరం నుండి నిర్మించాల్సిన లైన్ 100 మీటర్ల దూరం నుండి నిర్మాణం చేపడుతున్నారని చెప్పారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పట్టణీకరణకు మండల అభివృద్ధికి నిరోధకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అలైన్మెంట్ మార్చాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవిస్తూ ఏడాదిగా పోరాటం చేస్తున్న పట్టించుకోకుండా లైన్ నిర్మాణం చేపట్టడం అన్యాయమన్నారు. ఈ విషయంపై ఉమ్మడి



మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సీఎం రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. బడా బాబుల భూములను కాపాడడం కోసం పేద రైతులైన తమను బలి పశువులను చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. శరవేగంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కడ్తాల్ మండలాన్ని కాపాడాలని వారు కోరారు.దీక్షలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం తెలిపారు.



## వేధింపులకు భయపడొద్దు.. చట్టాలను సద్వినియోగపర్చుకోండి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించండి
- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల తెలిపారు

**భూపాలపల్లి, మహా :** లైంగిక వేధింపులకు గురైనప్పుడు మౌనం వహించాల్సిన అవసరం లేదని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, లైంగిక వేధింపుల నివారణ చట్టాలపై సోమవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సంఘమిత్ర కాలేజీలో జరిగిన కార్యక్రమంలో జడ్జి అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో సమానంగా మహిళలకు కూడా చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా ఆపద సంభవిస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి మల్లీశ్వరి, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మహిళా సాధికారత కోఆర్డినేటర్ బి. అనూష, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, సఖి అడ్మినిస్ట్రేటర్ గా యత్రి, మమతా, సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ బలి

**మాజీ ఎమ్మెల్యే,కల్వకుర్తి బీఆర్ఎస్ ఇంచార్జ్ జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, మహా:** ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని మాజీ ఎమ్మెల్యే, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జైపాల్ యాదవ్ అన్నారు.ములుగు పురపాలక సంఘంలో పారిశుద్ధ్యవిధులు నిర్వహిస్తూ 5 నెలలుగా జీతం అందక తీవ్ర మనస్తాపానికి లోనై,కుటుంబ భారం మోయలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన మహేష్ శ్రద్ధాంజలి కార్యక్రమంలో జైపాల్ యాదవ్,స్థానిక మాజీ జడ్పీటీసీ దశరత్ నాయక్ తో కలిసి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక కాలయాపన చేస్తున్నారని అన్నారు.మాజీ సర్పంచుల యొక్క,కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయక ఎంతో మంది ఆత్మహత్య చేసుకుంటుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు. గ్రామపంచాయతీ, పురపాలికలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు సరైన సమయంలో విడుదల చేయక వారి జీవితాలతో చెలగాటం ఆడు



తున్నారని ధ్వజమెత్తారు.ములుగు పురపాలికలో సిబ్బంది మహేష్ కు ప్రభుత్వం నుండి ఐదు నెలలుగా జీతం అందక ,కుటుంబ పోషణ భారమై,తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని తెలిపారు. మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మంజులా చంద్రమౌళి,జాతీయ బీసీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,బీసీ మండల అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్,పంత్యా నాయక్,మంగలపల్లి నర్సింహా,రామచంద్రయ్య, కృష్ణయ్య,గూద రాములు, చెగూరి రాములు,మూడ రవి,వెంకటేష్,అంజి,కృష్ణ,సురేష్,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మహా :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదని ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 జడ్పిటిసి, 109 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం పురుషులు 1,47,388 మంది,మహిళలు 1,54,744 , జిల్లాలో మొత్తం 3,02,147 మంది ఓటర్లున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 6వ తేదీ నుండి 8 వ తేదీలలోపు లిఖితపూర్వకంగా ఎంపిడివోలకు అందచేయాలని సూచించారు. అందిన అభ్యంతరాలను 9వ తేదీన పరిష్కరించి, తుది ఓటరు మరియు పోలింగ్ కేంద్రాల జాభితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు. 600 మంది ఓటర్లును ప్రామాణికంగా తీసుకుని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ, ఇంఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం: జిల్లా ఎస్పీ

**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పై తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని,ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని అన్నారు. పారదర్శకతతో పనిచేయడం పోలీసుశాఖ ప్రధాన ధ్యే



యమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి

**జాతీయ మాలమానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్**


**భూపాలపల్లి, మహా :** జయశంకర్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ను సోమవారం ముట్టడించారు. జీవో నెంబర్ 99 రద్దు చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాలల సత్తా ఏంటో చూపిస్తామని జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ అన్నారు. మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపి అనిచి వేస్తున్న తీరు జీవో 99 కు తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ జీవో 99 లో రద్దు చేయాలని ఎస్సి,మాల, దాని అనుబంధ కులాలమైన మేము ఎస్సి, సి, లలో మెరుగైన ప్రయోజనం పొందిన కులం మంటూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ. సి, వర్గీకరణ చేపట్టి మమ్మల్ని ఎస్సి. సి. కేటగిరిలో 3లో 26 కులాలుగా పొందుపరిచారు. వాస్తవానికి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం జనాభా లెక్క ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలి. ఇవి ఏమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ ప్రకారం3 గ్రూపులుగా ఎస్సీ 1 గ్రూపుకు 15 కులాలు కేటాయించి1%( ఒక శాతం) రిజర్వేషన్ను ఎస్సీ 2 గ్రూపుకు 18 కులాలు( మాదిగ9% కేటాయించి) ఎస్సీ గ్రూపుకు 3( మాల)కు 26 కేటాయించి5% రిజర్వేషన్ కేటాయించినారు. ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారు.మూలిగి నక్కపై తాటి పండు పడ్డట్టు ఏప్రిల్ 14,2025న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జీవో నెంబర్. 99



ఎస్సీలలో రోస్టర్ విధానం ఉత్తర్వులు జారీ చేశారు దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్లలో16 ఉన్న మాలలు ప్రస్తుతం22(మహిళ) పాయింట్ కు మారడం అది కూడా మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్, మెడికల్, పి, హెచ్, డి, ఇతర సీట్లలో అన్యాయం జరుగుతున్నది అట్టి రోస్టర్ విధానాన్ని 99 జీవోను రద్దు పరచి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా 119 నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముట్టడించడమే కాకుండా వినతి పత్రం అందించడం జరిగింది అందుకుగాను ఈరోజు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ గారి పిలుపు మేరకు ఈరోజు మాల మహానాడు నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వినతి పత్రం అందించడం జరిగింది. ఇచ్చిన అనంతరం మాపై అక్రమంగాఅరెస్టు చేసి భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. కార్యక్రమంలో కొత్తపల్లి గోరి మండల అధ్యక్షుడు పసుల రాకేష్. కునమల్ల రాజన్న, జంజర్ల సురేష్, భూ పెల్లి రవీందర్, దొంతు శ్రీనివాస్, జోగుల కుమార్, తాండ్ర మొగిలి, దండ్ర రణపతి, తాగంప కేశవులు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంక్షేమం కోసం యాజమాన్యం కృషి చేయాలి

- సింగరేణి యాజమాన్యం ఆశించిన లాభాల్లో 40% వాటాను కార్మికుల కేటాయించాలి
- సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణి రాంసింగ్



**బెల్లంపల్లి, మహా:** సింగరేణి సంస్థలో గడిచిన ఆర్థిక సంవత్సరంలో2024 2025 కార్మికులు 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 96% టార్గెట్ ను చేరుకొని రికార్డుస్థాయి ని నమోదు చేశారని అయినప్పటికీ సింగరేణి కార్మికులకు లాభాల వాటాలు కేటాయించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం మాని తన్వయ శాతం వాటాను లాభాల బోనస్ గా ప్రకటించాలని సింగరేణి లేబర్ యూనియన్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిరామ్ సింగ్ పేర్కొన్నారు.ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి కార్మికులకు లాభాల వాటాపై తక్షణమే ప్రకటన చేయాలని 40% లాభాల్లో బాగస్వామ్య వాటాను కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించి చెల్లించే తేదీని ఖరారు చేయాలని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి నాయకులు సింగరేణి సి అండ్ ఎండి కి విజ్ఞప్తి చేశారు. సంవత్సరం ఇటీవల ఏర్పాటైన నూతన ట్రాన్స్ఫర్ పాలసీరద్దు,సొంత ఇంటి పథకం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని లేదా పర్మినెంట్ చేయాలని, నూతన బొగ్గు గనులను వెంటనే ప్రారంభించాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ 37 గిరిజన గ్రామాల అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మహా :** ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో డిస్టిక్ ప్రాసెస్ ల్యాబ్ గా ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్ర



జలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఏదేని సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఒక శాఖ దృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చిన ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటమే మన ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమనిఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో సమగ్ర కార్యాచరణ తయారుచేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఆయన పేర్కొన్నారు.

**16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతమైన విధంగా పంపిణీ చేయడానికి అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారుసోమవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈపాస్ యంత్రాలను పంపిణీ చేశారు. రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామ పేర్కొన్నారు. రైతులు రద్దీ తగ్గించేందుకు అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడ తాయని ఆయన తెలిపారు. రైతు అవసరాలు తీర్చడం మన అందరి బాధ్యతని, ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ బాలక్రిష్ణ, డీఈఓ రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు మార్గదర్శిగా పని చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో



దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు.




# ఓయో కంపెనీ పేరు మారింది


## ఐపీఓ ముంగిట కీలక మార్పు

గ్లోబల్ ట్రావెల్ టెక్ ప్లాట్ ఫామ్ ఓయో (OYO) కంపెనీ పేరు మారింది. ఐపీఓ ముంగిట ఓయో మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ తన పేరును 'ప్రిజం'గా మార్చుకుంది. ఇది దాని అన్ని వ్యాపారాలకు గొడుగు సంస్థగా పనిచేస్తుంది. తమ ప్లాట్ ఫామ్‌కు సంబంధించిన వివిధ బ్రాండ్లను ఏకతాటిపైకి తీసుకురానుంది. అయితే ఒక బ్రాండ్‌గా ఓయో పేరు మాత్రం కొనసాగుతుందని కంపెనీ వెల్లడించింది. ఒరావెల్ స్టేస్ ఇకపై 'ప్రిజం లైఫ్' సంక్షిప్తంగా 'ప్రిజం'గా కొత్త కార్పొరేట్ గుర్తింపును కొనసాగిస్తుందని ఓయో షేర్ హోల్డర్లకు పంపిన లేఖలో బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ పేర్కొన్నారు."ప్రిజం మన విభిన్న వ్యాపారాలన్నింటికీ గొడుగులా పనిచేస్తుంది, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, మనం ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి మనకు సహాయపడుతుంది. ఇది మన వేర్వేరు బ్రాండ్లను విడిపోకుండా కలుపుతుంది" అని అగర్వాల్ లేఖలో పేర్కొన్నారు.

### కొత్త పేరు ఇలా వచ్చింది..

మాతృ సంస్థ పేరు మార్చాలని నిర్ణయించిన యాజమాన్యం కొత్త పేరు సూచించాలని ప్రపంచస్థాయిలో ఓ పోటీ పెట్టింది. ఇందులో 6,000 లకు పైగా వచ్చిన సూచనల్లో నుంచి ప్రిజం పేరును ఎంపిక చేసింది. అగర్వాల్ 2012లో స్థాపించిన ఓయో 35 దేశాల్లో 100 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తోంది. ఓయో, మోటెల్ 6, టౌన్ హౌస్, సండే, ప్యాలెట్ వంటి బ్రాండ్ల కింద హోటళ్లను ఈ గ్రూప్ పోర్ట్ ఫోలియో విస్తరించింది. వెకేషన్ హోమ్స్ విభాగంలో బెల్విల్లా, డాన్ సెంటర్, చెక్ మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి వివిధ బ్రాండ్లను నిర్వహిస్తోంది. అమెరికాలోని జీ6 హాస్పిటాలిటీ ద్వారా దక్కించుకున్న స్టూడియో 6 ఈ ఎక్స్టెండెడ్ స్టే కేటగిరీకి ప్రాతినిధ్యం వహిస్తోంది. అదనంగా, పోర్ట్ ఫోలియోలో వర్క్ స్పేస్ లు, సెలబ్రేషన్ స్పేస్ లు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భాగస్వామ్య సాధనాలు, డేటా సైన్స్ ప్లాట్‌ఫామ్‌లతో సహా ఆతిథ్య సాంకేతిక పరిష్కారాలను కూడా ఈ గ్రూప్ అందిస్తుంది.

# టీసీఎస్‌లో ఉద్యోగికి బలవంతపు రిటైర్‌మెంట్




దేశీయ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS)లో బలవంతపు రాజీనామాలు, ముందస్తు రిటైర్‌మెంట్‌లు చేయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. టీసీఎస్‌లో సుదీర్ఘకాలంగా ఉద్యోగిగా పనిచేసిన తమ సోదరుడిని ముందస్తు పదవీ విరమణ చేయించడమే కాకుండా, సెవెరెన్స్ పే లేదా ఎలాంటి పరిహారం కూడా ఇవ్వలేదని ఒక వ్యక్తి పేర్కొన్నారు. ఆ వ్యక్తి తమ సోదరుడికి జరిగిన విషయాన్ని రెడ్డిట్ లో పోస్ట్ చేశారు. "టీసీఎస్ ఉద్యోగిని 30 సంవత్సరాల తరువాత ముందస్తు పదవీ విరమణకు బలవంతం చేశారు. తొలగింపు వేతనం లేదు, పరిహారం లేదు" అని రెడ్డిట్ యూజర్ (silver_traveller) పేర్కొన్నారు. తన సోదరుడు తన జీవితంలో దాదాపు 30 ఏళ్లను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు అంకితం చేశాడని 'వర్క్ ప్లేస్ టాక్సిసిటీ' ట్యాగ్ కింద షేర్ చేసిన ఈ ఘటన పేర్కొంది.

### రిటైర్ అవుతావా.. తొలగించమంటావా?

30 ఏళ్లుగా కంపెనీకి విధేయుడిగా ఉన్న తమ సోదరుడికి నిర్ణయం తీసుకోవడానికి కేవలం 20 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారని రెడిట్ యూజర్ ఆరోపించారు. 2025 జూన్‌లో ఆయనను ఒక సమావేశానికి పిలిపించి, తొలగిస్తున్నట్లు చెప్పారని, ముందస్తు పదవీ విరమణను స్వీకరించడం లేదా తొలగింపును ఎదుర్కోవడం.. రెండిటిలో ఏదో ఒకదాన్ని నిర్ణయించుకోవాలని సరిగ్గా 20 నిమిషాలే సమయం ఇచ్చారని వాపోయారు. 50 ఏళ్ల వయసున్న తమ సోదరుడు ఇప్పుడు అనుభవజ్ఞులైన నిపుణులకు ప్రతికూలంగా ఉన్న జాబ్ మార్కెట్లో పరిమిత ఉద్యోగావకాశాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెడిట్ పోస్టుకు ఫాలోవర్ల నుంచి విశేష స్పందన వచ్చింది. చాలా మంది యూజర్లు బాధిత ఉద్యోగికి మద్దతుగా, టీసీఎస్ వైఖరికి వ్యతిరేకంగా కామెంట్లు చేశారు. కాగా టీసీఎస్ లో బలవంతపు రాజీనామా, అక్రమ తొలగింపుకు వ్యతిరేకంగా పలువురు ఐటీ, ఐటీఈఎస్ ఉద్యోగులు ఇటీవలే వీధుల్లోకి వచ్చారు. నోయిడా, కోల్ కతాలో ఆలిండియా ఐటీ, ఐటీఈఎస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీఈయూ) ఆధ్వర్యంలో ఈ నిరసనలు జరిగాయి. నిరసనలకు సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ, "టీసీఎస్ తొలగింపును ఆపండి, లేకపోతే ప్రతిఘటన మరింత గట్టిగా పెరుగుతుంది" అని ఏఐటీఈయూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# రూ. 3,820 కోట్ల ఐపీవో..

ఎడ్‌టెక్ యూనికార్న్ సంస్థ ఫిజిక్స్‌వాలా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి అప్‌డేటెడ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఐపీవో చేపట్టేందుకు వీలుగా సెబీకి తాజా ముసాయిదా పత్రాలను అందించింది. రూ. 3,820 కోట్ల సమీకరణకు ప్రణాళికలు వేసిన కంపెనీ తొలుత 2025 మార్చిలో గోప్యతా విధానంలో సెబీకి దరఖాస్తు చేసింది. దీనిలో భాగంగా మరోసారి అప్‌డేటెడ్ పత్రాలను దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా కంపెనీ రూ. 3,100 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికితోడు మరో రూ. 720 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. ప్రమోటర్లు అలఖ్ పాండే, ప్రతీక్ బూబ్ విడిగా రూ. 360 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ చేయనున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఇరువురుకీ విడిగా 40.35 శాతం చొప్పున వాటా ఉంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 461 కోట్లు ఆఫ్‌లైన్, హైబ్రిడ్ సెంటర్ల ఏర్పాటుకు వెచ్చించనుంది. మరో రూ. 548 కోట్లు ప్రస్తుత కేంద్రాల లీజ్ చెల్లింపులకు వినియోగించనుంది.






# దేశంలో క్రెడిట్ కార్డులు రూ.11.16 కోట్లు

దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య, వాటి ద్వారా చేసే వ్యయం ఏటా పెరుగుతోంది. క్రెడిట్ కార్డుల వినియోగం గత ఏడు నెలల్లో గణనీయంగా పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. 2025 జనవరిలో 10.89 కోట్ల క్రెడిట్ కార్డులు ఉండగా, జూలై నాటికి ఈ సంఖ్య 11.16 కోట్లకు చేరింది.

### ఖర్చు కూడా పెరుగతోంది..

కార్డుల జారీతోపాటు వినియోగదారులు నెలకు చేసే సగటు ఖర్చు కూడా పెరుగుతోంది. సగటున ఒక కార్డు ద్వారా చేసిన వ్యయం ఈ ఏడాది జనవరిలో రూ.16,950 నుంచి జులై నాటికి రూ.17,399కి ఎగబాకింది. అంటే 2.65 శాతం వృద్ధి. ఇది వినియోగదారుల ఖర్చు అలవాట్లలో మార్పును సూచిస్తుంది.

### వినియోగదారుల ప్రవర్తనలో మార్పులు

- ఈఎంఐ, బీఎన్‌పీఎల్ స్కీములు, క్యాష్‌బ్యాక్‌లు, రివార్డుల వల్ల వినియోగం పెరుగుతోంది.
- డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో చిన్న లావాదేవీలు కూడా కార్డుల ద్వారా జరుగుతున్నాయి.
- కార్డు జారీలు పెరగడం, సులభమైన అంగీకార విధానాలు వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# భారత్‌పై జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు



**కీవ్:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ.. భారత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమే అంటూ కుండబద్దలు కొట్టారు. దీంతో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయానికి మద్దతు ఇచ్చినట్టు అయ్యింది. భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీపై అడిగిన ప్రశ్నకు జెలెన్‌స్కీ సమాధానం ఇస్తూ.. రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే. రష్యాను కట్టడి చేయాలంటే సుంకాలు అవసరం అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో అలస్కాలో ట్రంప్‌పుతిన్ భేటీకి ఉక్రెయిన్‌కు ఆహ్వానించకపోవడం విచారకరమని కామెంట్స్ చేశారు. అయితే, మాస్కోకీవ్ మధ్య సంధి కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. కాగా.. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోదీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి సమయంలో నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం. ఇదిలా ఉండగా.. రష్యాఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ చర్యలపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలస్కాలో ట్రంప్‌పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు ట్రంప్ రెడీ అవుతున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత తమదే అంటూ ట్రంప్ చెప్పుకొచ్చారు.

# మూరెడు మల్లెపూలే కాదు.. వీటితోనూ తంటాలే!

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. మలయాళ నటి నవ్య నాయర్‌కి ఆస్ట్రేలియాలో రూ.1.14 లక్షల జరిమానా విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూరెడు మల్లెపూలు.. అదీ బ్యాగులో ఉన్నందుకే ఆమెకు ఆ ఫైన్ పడింది. ఈ చేదు అనుభవంపై ఆమె సైటైర్లు వేసుకుంటోంది కూడా. అయితే.. ఆస్ట్రేలియా మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ చట్టాలు ఉన్న విమానాశ్రయాంగా పేరుంది. కేవలం మల్లపూలే కాదు.. మరికొన్ని వస్తువులను కూడా అక్కడికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని మీకు తెలుసా?.. ఓనం ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వెళ్లిన మల్లూ బ్యూటీ నవ్య నాయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. తన తండ్రి తచ్చిన మల్లెపూల మూరను ఆమె బ్యాగులో ఉంచుకుని ఎయిర్‌పోర్టులో దిగారు. అయితే.. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. 28 రోజుల్లో ఆ జరిమానా కట్టాలని ఆమెకు స్పష్టం చేశారు. మల్లెపూల తరహాలో మూరెడున్న వంద కేటగిరీల వస్తువులపై అక్కడ నిషేధం అమల్లో ఉంది. అందులో.. తాజా, ఎండిన పూలు, తాజా పండ్లు, కూరగాయలు, మూలికలు, మసాలా దినుసులు, గింజలు, పాల సంబంధిత ఉత్పత్తులు, బర్ఫీ.. రసగుల్లా, రసమలై, గులాబ్‌జామూన్, మైసూర్ పాక్, సోన్‌పాపిడి ఇలా.. స్వీట్లు, బియ్యం, టీ, ఇంటి భోజనం, తేనే, పెంపుడు జంతువుల ఆహారం..



ఈకలు, ఎముకలు, చర్మం (సంబంధిత వస్తువులు కూడా!), చెట్లు.. జంతువుల నుంచి తయారు చేసిన మందులు, చివరకు.. విమాన, నౌకల ప్రయాణాల నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని కూడా అనుమతించరంతే. ప్రయాణికులు వీటిని తీసుకెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. పైగా వాటి వల్ల పర్యావరణానికి హాని అని భావిస్తున్నారు. చివరకు.. మన పండుగలు పబ్బాలు ఉన్నాయని విజ్ఞప్తులు చేసుకున్నా కూడా వాళ్లు వినరు. అయితే మాపుల్ చెట్ల నుంచి తయారు చేసిన షుగర్ సిరప్‌కు మాత్రం ఎందుకనో అనుమతిస్తారు!. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించారు. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో మాట్లాడుతూ.. నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది. కానీ, ఆస్ట్రేలియా సరిహద్దుల్లో నిషేధిత వస్తువులపై కఠిన నియమాలు అమలవుతున్నాయి. ఆస్ట్రేలియా బయోసెక్యూరిటీ చట్టాల ప్రకారం.. నిషేధిత/ప్రకటించని వస్తువులు (ఆహారం, మొక్కలు, జంతు ఉత్పత్తులు, ఔషధాలు) సరిహద్దులో పట్టుబడితే.. వెంటనే వాటిని ధ్వంసం చేస్తారు. ప్రయాణికులకు తక్షణ జరిమానాలు విధిస్తారు. విషయం తీవ్రమైందిగా భావిస్తే.. వీసా రద్దు చేస్తారు. మరింత తీవ్రమైందిగా అనుకుంటే.. తీవ్ర ఉల్లంఘనల కింద పరిగణించి జైలు శిక్ష కూడా విధించవచ్చు. అందుకే ప్యాసింజర్ కార్డులో వాటి గురించి తప్పనిసరిగా పేర్కొనాలి. అప్పుడు.. అనుమతించని వస్తువులు తీసేసినా జరిమానా ఉండదు. లేకుంటే.. నవ్య నాయర్‌లా 15 సెం.మీ. మల్లెపూలకు లక్ష రూపాయల జరిమానా చెల్లించాల్సి వస్తుంది. నవ్యా నాయర్(ధన్య వీణ) 1985 అక్టోబర్ 14న కేరళలోని అలప్పుశా జిల్లాలో జన్మించారు. 2001లో ఇష్టం అనే చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేశారు, ప్రధానంగా మలయాళ సినిమాల్లో.. ఆడపా దడపా తమిళ, కన్నడ చిత్రాల్లో కూడా నటించారు. పృథ్వీరాజ్ సుకుమారన్‌తో జంటగా నటించిన నందనం అనే సినిమాలో నటనకు కేరళ రాష్ట్ర ఉత్తమ నటి అవార్డు లభించింది. ఆమె క్లాసికల్ డాన్స్‌లో శిక్షణ పొందిన నర్తకి, పలు స్టేజ్ షోలు కూడా చేశారు. 2010లో వ్యాపారవేత్త సంతోష్ మెనన్ను వివాహం చేసుకున్నారు.. ఈ జంటకు ఓ కుమారుడు. యాక్టింగ్‌తో పాటు టీవీ షోలు, రచనల ద్వారా కూడా ప్రేక్షకులను ఆమె ఆకట్టుకుంటున్నారు.

# జెన్ జీ నిరసనలు.. నేపాల్ ప్రధాని కేపీ ఓలి కుటుంబ సభ్యులపై రాళ్లదాడి

కాఠ్‌మాండు: నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియాపై విధించిన బ్యాన్‌ను ఎత్తివేయాలంటూ అక్కడి యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఆందోళన కారుల్ని నిలువరించేందుకు పోలీసులు, ఆర్మీ బలగాలు చేసిన ప్రయత్నాల కారణంగా సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గాయపడ్డారు. అయినప్పటికీ నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలో జెడ్ జనరేషన్ మొదలు పెట్టిన ఉద్యమం తారాస్థాయికి చేరింది. ఆందోళన కారులు నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి పూర్వీకుల ఇంటిపై రాళ్లు విసిరారు. రాజధాని కాఠ్‌మాండూతో పాటు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రధాని ఓలి స్వస్థలమైన దమక్ వరకు ఈ ఉద్యమం విస్తరించింది. కోశీ ప్రావిన్స్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. నేపాల్‌లో రోజురోజుకీ పెరిగిపోతున్న అవినీతిని అంతమొందించేందుకు యువత సోషల్ మీడియాను విపరీతంగా వినియోగిస్తోంది. ఎక్కడ అవినీతి జరిగినా క్షణాల్లో సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. దీంతో యువతకు భయపడిన నేపాల్ ప్రభుత్వం గత గురువారం(సెప్టెంబరు 4) మెటా,యూట్యూబ్,ఎక్స్.కామ్ ఇలా మొత్తం 26 సోషల్ మీడియా ఛానెల్స్‌ను బ్యాన్ చేసింది. దీంతో నేపాల్ యువత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పెదవి విరిచింది. ఆ దేశ సుప్రీంకోర్టు సైతం సోషల్ మీడియాపై ఆంక్షలు ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ఆ ఆదేశాల్ని నేపాల్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ నేపథ్యంలో గత గురువారం నుంచి, యువత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తున్నారు. జెనరేషన్‌జెడ్ యువత రాజధాని కాఠ్‌మాండూ నగర వీధుల్లో ఉద్యమాన్ని సోమవారం ముమ్మరం చేసింది. దేశంలో పెరిగిపోతున్న అవినీతి పారద్రోలడం,సోషల్ మీడియా బ్యాన్ ఎత్తివేయడంతో పాటు ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**నేపాల్ హోం మంత్రి రాజీనామా**

నేపాల్ హోం మంత్రి రమేశ్ లేఖక్ రాజీనామా చేశారు. అల్లర్లకు బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకొన్నారు. తన రాజీనామా లేఖను ప్రధాని కేపీ ఓలికి అందజేశారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | మంగళవారం, హైదరాబాద్ | 09-09-2025

ANN తెలుగు

## రాజకీయాల్లోకి త్రిష..

### విజయ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు!

నటి త్రిష.. తొలుత తమిళంలో జోడి అనే చిత్రంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయే పాత్రలో నటించారు. ఆ తర్వాత సూర్యకు జంటగా మౌనం పేసియదే చిత్రంతో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం మంచి పేరు తెచ్చి పెట్టింది. ఆ తర్వాత విక్రమ్ సరసన నటించిన సామి చిత్రం త్రిషను స్టార్ హీరోయిన్ చేసింది. అంతే ఆ తరువాత కెరీర్ పరంగా వెనక్కి తిరిగి చూసుకోవలసిన ఈ బ్యూటీకి కలగలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ అంటూ అన్ని భాషలలో నటిస్తూ అగ్ర కథానాయకిగా మారారు. ఈ 42 ఏళ్ల చెన్నై సుందరి ఇప్పటికీ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ కావడం గమనార్హం. అదేవిధంగా కథానాయకిగా 25 వసంతాలు పూర్తి చేసుకున్నారు. చాలామంది హీరోయిన్ల మాదిరిగానే త్రిష కెరీర్లోను చాలా ఎత్తు పల్లాలు చోటుచేసుకున్నాయి. అలా పడి లేస్తూ తన కెరీర్‌ను పదిల పరుచుకుంటూ వస్తున్న త్రిష ఇప్పుడు మళ్లీ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారనే చెప్పవచ్చు. ప్రస్తుతం ఈమె సూర్యకు జంటగా నటిస్తున్న కరుప్ప చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని దీపావళి సందర్భంగా తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. అదే విధంగా తెలుగులో చిరంజీవికి జంటగా నటిస్తున్న విశ్వంభర చిత్రం కూడా షూటింగ్ పూర్తి చేసుకొని వచ్చే ఏడాది సమ్మర్‌లో బరిలోకి దిగడానికి సిద్ధమవుతోంది. దీంతో ప్రస్తుతం ఈమె చేతిలో కొత్త చిత్రాలు ఏమీ లేవు. ఇదిలా ఉంటే త్రిష త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. నటుడు విజయ్ త్రిషకు మంచి మిత్రుడు. అయితే స్నేహబంధం కొందరు వేరే విధంగా కూడా ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. కాగా విజయ్ రాజకీయ రంగ ప్రవేశం చేసి 2026లో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకల్లో 25 ఏళ్ల సినీ కెరియర్ గాను నటి త్రిషకు స్పెషల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాను నటించిన ఒక్కో హీరో గురించి త్రిష మాట్లాడారు. నటుడు విజయ్ గురించి ఆమె మాట్లాడుతూ ఆయన నూతన పయనానికి గుడ్ లక్ అని పేర్కొన్నారు అదేవిధంగా విజయ్ కి ఎలాంటి కల ఉన్నా అది నెరవేరాలని, అందుకు ఆయన అర్హుడని, ఆయనకు తన శుభాకాంక్షలు అని అన్నారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



## తెలుసు కదా.. బై బై!

'తెలుసు కదా' యూనిట్‌కు బై బై చెప్పారు రాశీ ఖన్నా. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. ఈ చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబరు 17న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర షూట్‌ను పూర్తి చేశారు రాశీ ఖన్నా. ఈ సందర్భంగా 'తెలుసు కదా' సినిమా ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ –"కెమెరాలు ఆగి పోయిన తర్వాత కూడా మర్చి పోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలు కలగలిసిన ప్రయాణం ఇది. ఇందులో నాతో పాటు నడిచిన చిత్రయూనిట్ అందరికీ కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎదురు చూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌లా ఉంటుంది" అని పేర్కొన్నారు.



## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

## సోషల్ మీడియాలో ప్రైవేట్ వీడియోలు, ఫోటోలు



సినీ నటి రంగ సుధపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు వైరల్ కావడంతో ఆమె పంజగుట్ట పోలీసులను ఆశ్రయించారు. రాధాకృష్ణ అనే వ్యక్తి తనపై అసభ్యకర పోస్టులు చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తాము కలసి ఉన్న సమయంలో తీసిన కొన్ని ప్రైవేట్ వీడియోలు, ఫొటోలు బయట పెడతానని గతంలోనే రాధాకృష్ణ తనను బెదిరించాడని ఆమె ఫిర్యాదులో తెలిపారు. ప్రస్తుతం కొన్ని ట్విటర్ పేజీలతో పాటు రాధకృష్ణ కూడా అసభ్యకర పోస్టులు చేస్తున్నాడని నటి ఫిర్యాదులో ప్రస్తావించారు. దీంతో పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు షేర్ చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గతంలో రాధకృష్ణతో రంగ సుధ రిలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇద్దర మధ్య విబేధాలు రావడంతో గతకొంత కాలంగా రంగ సుధ.. రాధకృష్ణకు దూరంగా ఉంటుంది. ఈ కోపంతోనే ఆయన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిస్తున్నట్లు తెలుస్తోంది. మోడల్ రంగం నుంచి ఇండస్ట్రీలోకి వచ్చిన రంగ సుధ.. చిన్న చిన్న పాత్రలు చేస్తూ.. మలయాళంలో హీరోయిన్ గా మారింది. తేరి మేరీ అనే మలయాళ సినిమాలో ఆమె సెకండ్ హీరోయిన్ గా నటించింది. ఈమెకు సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ బేస్ ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com